



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు 11




# సరిలేరు.. నీకెవ్వరు..!



## ఆపన్న హస్తంగా.. యువ నేత పట్నం అవినాష్‌రెడ్డి

## అభాగ్యులకు అండగా.. ప్రజా సేవలో నిమగ్నం



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్26) : ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి..: అని అభ్యర్థిస్తే సాయం చేసేవారు కొందరైతే కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చాలు అలాంటి అభాగ్యులకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యం నింపుతున్నారు బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్‌రెడ్డి, నేరుగా సమస్య విన్నవించినా. లేదా సామాజిక మాధ్యమాల్లో ఆయన దృష్టికి వెళ్లినా తక్షణం స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎక్కడి నుంచైనా ఆపదలో ఉన్న నిరుపేదలకు సాయం చేస్తున్నారు. తన తండ్రి పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు. ఇక తన పుట్టిన రోజు నాడు నలుగురికి ఉపయోగపడే మంచిపని చేయాలని పరితపించే ఆయన ఏటా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. గతంలో తన పుట్టిన రోజును ఆడంబరంగా జరపవద్దని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మిగతా 2లో

# చకచకా బల్దియా పునర్విభజన

★ పరిపాలన సులభతరమే లక్ష్యం
★ మేడ్చల్ జిల్లాకు మూడు కొత్త జోన్లు
★ నలుగురు ఐఏఎస్‌లతో పటిష్ట వ్యవస్థ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ః గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పునర్విభజన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా పూర్తి చేస్తోంది. పెరుగుతున్న నగర విస్తీర్ణం, జనాభా అవసరాలకు అనుగుణంగా పరిపాలనను మరింత ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ సంస్కరణలు చేపట్టినట్లు తెలుస్తోంది.నగర పరిధిలో కొత్తగా 27 శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో పాటు, ఇప్పటివరకు ఉన్న 150 డివిజన్లను 300 డివిజన్లుగా విస్తరించారు. అదేవిధంగా పరిపాలనా మిగతా 2లో

## జాతీయ రహదారిపై వృధాగా మంచినీరు

★ వాల్వ్ లీకేజీతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

2లో



## నేనూ గరీబ్ ఎమ్మెల్యేనే.. అందుకే మీతోనే ఉన్నా

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

2లో



# చకచకా బల్దియా పునర్విభజన


కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌గా సందీప్ కుమార్...బాధ్యతలు స్వీకరణ


ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధికా గుప్తా ఐఏఎస్


మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌గా సంచిత్ గంగ్వార్(ఐఏఎస్)..

***మొదటిపేజీ తరువాయి...***

సౌలభ్యం కోసం 12 జోన్లు, 60 సర్కిళ్లను ఏర్పాటు చేశారు. ఈ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్ అనే మూడు కొత్త జోన్లు ఏర్పాటయ్యాయి.

**జోనల్ పాలనకు ఐఏఎస్‌ల బాధ్యతలు:**

పునర్విభజన అనంతరం జోనల్ పాలనను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను నియమించింది. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా ఇప్పటికే ఆపూర్వ చౌహాన్ కొనసాగుతుండగా, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న రాధిక గుప్తాను ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా నియమించారు. అలాగే నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సంచిత్ గంగ్వార్కు మల్కాజిగిరి జోనల్ కమిషనర్ బాధ్యతలు అప్పగించగా, టీ.ఆర్ అండ్ బి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సందీప్ కుమార్ ఝాను కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ విధంగా జిల్లాలో జోనల్ కమిషనర్‌లుగా నలుగురు ఐఏఎస్ అధికారులు బాధ్యతలు చేపట్టారు.

**బాధ్యతల స్వీకరణ – పరిపాలనకు కొత్త ఊపు:**

శుక్రవారం నాడు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌గా సందీప్ కుమార్ ఝా కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయంలో, మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌గా సంచిత్ గంగ్వార్ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో, ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధిక గుప్తా ఉప్పల్ జోనల్ కార్యాలయంలో అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, అధికారులు,ఉద్యోగులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్‌లకు పూల బోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జీహెచ్ఎంసీ పునర్విభజనతో ప్రజాసేవలు వేగవంతం అవుతాయని, సమస్యల పరిష్కారంలో పారదర్శకత పెరుగుతుందని అధికార వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# జాతీయ రహదారిపై వృధాగా మంచినీరు

## ★ వాల్వ్ లీకేజీతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26):** మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో సమీపంలో జాతీయ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన మంచినీటి వాల్వ్ నుంచి నిత్యం లీకేజీ జరుగుతూ భారీగా నీరు వృధాగా పోతున్నది. కాలనీలకు నీరు విడుదల చేసిన ప్రతిసారీ వాల్వ్ నుంచి విపరీతంగా నీరు బయటకు వచ్చి రోడ్డుపై ప్రవహిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పట్టణంలో ఇప్పటికే తీవ్ర నీటి ఎద్దడి నెలకొని ఉన్న నేపథ్యంలో, ఇలా విలువైన మంచినీరు వృధాగా పోవడం తగదని కాలనీవాసులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.నిత్యం రోడ్డుపై నీరు ప్రవహించడంతో జాతీయ రహదారి గుంతల మయంగా మారుతోందని, దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రమాదాలకు ఆస్కారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, తక్షణమే మరమ్మత్తులు చేపట్టి వాల్వ్ లీకేజీని అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# నేనూ గరీబ్ ఎమ్మెల్యేనే.. అందుకే మీతోనే ఉన్నా





**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 26):** నేనూ పేదరికం నుండి వచ్చిన వాడినే.. కుటుంబంలో ఉన్న కష్టాలు అన్నీ తెలిసిన వాడిని కాబట్టే గరీబ్ ఎమ్మెల్యేగా నిరంతరం మీతోనే ఉంటున్నానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన మనసులోని మాట ను బయటపెట్టాడు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆద్వర్యంలో ఫెమినా సేవా మండలి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెమినా మహిళా సేవా మండలి ఆద్యక్షురాలు ఆలియా సుల్తానా ఆద్వర్యంలో ఫ్యాషన్‌డిజైనింగ్, బోటిక్ వంటి ఓరియంటెడ్ ఇన్‌కం జనరేటెడ్ కోర్సులలో శిక్షణ పొందిన 200 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల కోసం ఆలియా సుల్తానా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. పేద మహిళలను ఆర్ధికంగా ఆదుకునేందుకు ఆమె చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఇరవై ఐదేళ్ల కిందట ఆలియా సుల్తానా చేస్తున్న కార్యక్రమాలు తన దృష్టికి రావడంతో ఏదైనా సహాయం కావాలని అడుగగా ఐదు కుట్టుమిషన్లు అవసరమని తెలపడంతో అప్పుడే 25 వేల నగదును అందించినట్లు గుర్తు చేసుకున్నాడు. ఇలాంటి స్వయం ఉపాధి కోర్సులు నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆర్ధికంగా వృద్ధిచెంది ధైర్యంగా ఉంటారన్నారు. మీరంతా ఓటేస్తేనే నేను ఎమ్మెల్యే అయ్యానని, మీకు రాని జీతం తనకు వస్తుందన్నారు. అలా వచ్చిన జీతానితో తాను కనీసం చాయ్ కూడా తాగనని, ప్రతి పైసా సమాజసేవకు, పేద ప్రజల అవసరాలకు అందిస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయపడే అలవాటు అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల కోసం మైనార్టి వెల్ఫేర్ ద్వారా కమ్యూనిటీ భవన నిర్మాణానికి సిద్దంగా ఉన్నామన్నారు. అంజుమన్ కమ్యూనిటీ భవనం కోసం కోటి రూపాయల నిధులు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఎంతో కష్టపడి ఓరియంటెడ్ కోర్సులు నేర్చుకున్న మహిళలకు జాబ్ వర్క్ అందేవిదంగా చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తానన్నారు.

**25 వేల మందికి కోర్సును నేర్పించాం – ఆలియా సుల్తానా**

మహిళల జీవితాల్లో మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో ప్రారంబించిన ఓరియంటెడ్ ఇన్‌కం జనరేటెడ్ సిస్టమ్ ద్వారా ఇప్పటి వరకు 25 వేల మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఫెమినా మహిళా సేవా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా తెలిపారు. పేద మధ్య తరగతి మహిళలకు ఇలాంటి స్వయం ఉపాధి కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. తమ ద్వారా 150 రంగాలలో స్వయం ఉపాధి కోర్సులకు శిక్ష ణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కేవలం షాద్‌నగర్ ప్రాంతంలోనే సుమారు 300 మంది మహిళలు బ్యూటీ పార్లర్, 2 వేల మంది ఫ్యాషన్ డిజైనింగ్ రంగాలలో శిక్షణ తీసుకుని స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ఇందులో బాగంగానే నేడు 200 మంది శిక్షణ పొందిన మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్‌లను అందించడం జరిగిందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, కృష్టారెడ్డి, రఘు నాయక్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఎండి ఇబ్రాహిం, అదనపు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# సరిలేరు.. నీకెవ్వరు..!





***మొదటిపేజీ తరువాయి...***

పిలుపునిచ్చారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న కుటుంబాలకు అపన్న హస్తంగా.. పట్నం అవినాషన్న నిలుస్తున్నారు. ఆపద సమయాల్లో వేలాది మందికి సాయమందిస్తూ ఆపద్బాంధవుడవుతున్నారు. అభాగ్యుల కష్టాలు తెలసుకుని అపన్నహస్తం అందిస్తున్నారు. నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా ఆయనకు కలిసి చెప్పుకున్నా, వాట్సాప్ ద్వారా చేరవేసినా, ట్విటర్ ద్వారా విన్నవించినా వెంటనే పరిష్కారం చూపుతున్నారు. షాబాద్ మండలంలో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. మండల పరిధిలోని తాళ్లపల్లి, మన్‌మర్రి, బోడంపహాడ్ గ్రామాల్లో పర్యటించారు. తాళ్లపల్లిలో కూకట్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. నర్సింహులు తండ్రి సాములయ్య, మన్‌మర్రిలో బీఆర్ఎస్‌నేత శ్రీనివాస్‌రెడ్డి



కుమారుడు నవీన్ కుమార్‌రెడ్డి, బోడంపహాడ్‌లో సుధాకర్‌రెడ్డి బంధువు గూరు రాంరెడ్డి, అలాగే బాలకృష్ణ తండ్రి మలయ్య మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుబూతిని వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ఆంకాక్షించారు. బాధిత కుటుంబాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటానని భరో ఇచ్చారు. తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. ఓ వైపు ప్రజా సేవ చేస్తూనే మరో వైపు పార్టీ కార్యక్రమాల్లో తనదైన శైలిలో ముందుకు దూసుకు పోతున్నారు. నియోజకవర్గంలో పార్టీకి పెద్దదిక్కుగా ఉన్నారు. ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ముందుండి అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్నారు. షాబాద్ గడ్డకు తనకు సాటి మరొవ్వరు లేరని నిరూపించుకుంటున్నాడు.







# జిల్లా కార్యవర్గ ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ : డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ః కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ ఏర్పాటుకు వచ్చే నెల 3,4 తేదీలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని డిసిసి జిల్లా అధ్యక్షులు ధారాసింగ్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో విలేకరుల సమావేశం జిల్లా అబ్జర్వర్లు వినోద్ రెడ్డి,నరేందర్, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ధారసింగ్ మాట్లాడుతూ... ఏఐసీసీ తనపై నమ్మకంతో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించడం జరిగిందన్నారు. జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని టిపిసిసి ఆదేశాల మేరకు వచ్చే నెల 3న తాండూరు,వికారాబాద్ కు సంబంధించిన కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్యనాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అలాగే 4న కొడంగల్, పరిగి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని,స్వీకరించిన దరఖాస్తులను టిపిసిసి అధిష్టానానికి పంపిస్తే వారు జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 20 నుంచి 25 శాతం వరకు మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.జిల్లా కార్యవర్గములో వివిధ హోదాలు కలిపి మొత్తం 15 మంది ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ నాయక్, చిగుళ్ల పల్లి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, సత్యనారాయణ, బక్క యాదగిరి,శ్రీనివాస్ ముదిరాజ్, గురువా రెడ్డి,అశోక్ ముదిరాజ్,రెడ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

# మహిళా క్రికెట్‌లో కొత్త శకానికి బాటలు వేస్తున్న కావ్యశ్రీ...

### మేడ్చల్ బిజెపి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 26):మేడ్చల్ నియోజకవర్గం మేడిపల్లి వార్డు పరిధిలోని పర్వతాపూర్ సాయి ఐశ్వర్య కాలనీలో నివసిస్తున్న సుజాత ? శ్రీనివాస్ నాయక్ దంపతుల కుమార్తె కావ్యశ్రీ మహిళా క్రికెట్‌లో తెలంగాణ రాష్ట్ర కెప్టెన్‌గా రాణిస్తూ, భారత అండర్-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి తన వైయస్సార్ ట్రస్ట్ ద్వారా కావ్యశ్రీకి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వేదికపై భారత దేశ కీర్తి పతాకాన్ని ఎగరవేయడంలో మహిళా క్రీడాకారిణులు కూడా కీలక పాత్ర పోషించడం గర్వకారణమన్నారు. రెక్కలు విప్పిన విహంగంలా మహిళా క్రికెట్‌లో ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న కావ్యశ్రీ ప్రస్థానం ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమాజంలో అమ్మాయిలకు ఎదురయ్యే అనేక ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కొని జాతీయస్థాయిలో రాణిస్తున్న కావ్యశ్రీకి వెన్నుముకగా నిలిచి అన్ని విధాలుగా అండగా ఉన్న తల్లిదండ్రులు సుజాత, శ్రీనివాస్ నాయక్‌లు అభినందనీయులని తెలిపారు. కుమార్తె అభిరుచిని గౌరవిస్తూ ఆమె ముందడుగు వేయడానికి ప్రోత్సహించిన తీరు ఇతర తల్లిదండ్రులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.శారీరక శ్రమతో కూడిన క్రికెట్ వంటి కఠినమైన రంగాన్ని ఎంచుకుని ముందుకు సాగుతున్న క్రమంలో లిగమెంట్ టియర్ వంటి గాయాలు ఎదురైనా,



అపారమైన మనోధైర్యంతో తిరిగి మైదానంలో నిలబడటం అభినందనీయమన్నారు. కావ్యశ్రీ తమ ప్రాంత బిడ్డ కావడం తనకు ప్రత్యేక గర్వంగా ఉందని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రామోజీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కర్ణాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గోంగూల బాలేష్, జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి, వార్డు జనరల్ సెక్రటరీ బల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం సత్యనారాయణ గౌడ్, శేఖర్ గౌడ్, బీజేవైఎం మోహన్ యాదవ్, జస్వంత్ గౌడ్, సాయి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం :ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

### ★సర్పంచ్ అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 26):కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అనూష మేఘరాజ్ ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలో ఈ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.అనంతరం నూతన సర్పంచ్ అనూష మేఘరాజ్ మాట్లాడుతూ..తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని కోరారు.మా గ్రామ పంచాయతీకి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యేని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ సొసైటీ చైర్మన్ లు సతీష్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచులు కాటం రామచంద్రయ్య, నారాయణ, మాజీ సొసైటీ డైరెక్టర్ రాము, పరశురాం,గోపాల్,భాస్కర్ వివిధ గ్రామాల ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపుతో.. తిరుపతిలో మొక్కు చెల్లించుకున్న యువకుడు



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 26): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులు గెలుపొందడంతో యువకుడు మొక్కు చెల్లించుకున్నాడు. ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి శ్రీనివాస్, వార్డు సభ్యులు గెలుపొందారు. దీంతో తన మొక్కు తీర్చుకునేందుకు గ్రామానికి చెందిన జడల గోవింద్ శుక్రవారం తిరుపతిలో మోకాళ్లపై శ్రీవారి మెట్లు ఎక్కుతూ శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లు తెలిపాడు.

# కంకల్ సర్పంచ్ వీరేశంను సన్మానించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



పూడూర్, మేజర్ న్యూస్ డిసెంబర్ (26): పూడూర్ మండల పరిధిలోని రాకంచెర్ల దేవాలయ సమీపంలో కంకల్ గ్రామ సర్పంచ్ వీరేశంను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శాలువా పూలమాలతో సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం కంకల్ సర్పంచ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి, తమకు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం,సురేష్, వార్డ్ నెంబర్లు ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### ★ గ్రామ సర్పంచ్ వార్వాల అంజిలయ్య, ఉప సర్పంచ్ విజయ్ కుమార్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ః కుల్కచర్ల గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసా గుతున్నాయని గ్రామ సర్పంచ్ వార్వాల అంజిలయ్య, ఉప సర్పంచ్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. చెత్త సేకరణ, శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గాదె మహిపాల్ ముదిరాజ్, కాటన్ పల్లి మహిపాల్, గ్రామ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



### తెలంగాణ ఉద్యమకారుడు ఖాసిం పాషాను ఆప్యాయతగా పలకరించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

బషీరాబాద్, మేజర్ న్యూస్( డిసెంబర్ 26)ః బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామ ఉపసర్పంచ్ తెలంగాణ ఉద్యమకారుడు ఖాసిం పాషా ను పలకరించి ఉప సర్పంచ్ శుభాకాంక్షలు అని తెలిపారు.గ్రామ అభివృద్ధికి అందరితో కలిసి పని చేసుకోవాలన్నారు. తాండూర్ ఆలయ కమిటీ చైర్మన్ నర్సింలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

**CHANGE OF NAME**

I, Bhagwatiben Kanthilal Patel,
W/o. Kanthilal Patel,
R/o. Villa No. 38, Meadows,
Pet-Basheerabad, Quthbullapur,
Medchal–Malkajgiri District,
Telangana – 500067,

do hereby declare that I have changed my name
from Bhagwati Ben
to Bhagwatiben Kanthilal Patel
for all purposes.

Henceforth, I shall be known as
Bhagwatiben Kanthilal Patel only.

**NAME CHANGE**

I G. LINGAMMA (old name) R/0:1-1/19, Kondapur, Ghatkesar, Medchal - Malkajgiri, Hyd, TS-501301. Here by declare that I have changed my name as LIN-GALA MADHAVI (new name) W/O LINGALA BALAKISHAN.

## కిస్మత్పూర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని కిస్మత్పూర్ శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యం. క్రీస్తు బోధనలను విద్యార్థులు ఆట పాటలతో చేసి చూపించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని మతాల సారాంశాన్ని తెలియజేస్తున్నామని. వాటిలోని నీతిని విద్యార్థులకు తెలియవలసిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిన్ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బండరాళ్ళపై బేస్ లేకుండ.. కెఎల్ఐ ఉపకాలువ కట్ట వేశారు

- కట్ట కుంగి నీరు జాలువారడంతో దెబ్బతింటున్న పంటపొలాలు, విద్యుద్ఘాత భయంతో అల్లాడుతున్న రైతులు
- సమస్య పరిష్కారానికి మైనర్ ఇరిగేషన్‌శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, కల్వకుర్తి ఎమ్మెల్యేకు విన్నపించినా ఫలితం లేదంటూ ఆవేదన
- అధికారుల ఉదాసీనత,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తమ పాలిట శాపమైందంటున్న నల్లవారిపల్లి రైతులు



కెఎల్ఐ డి–82 ఉపకాలువ జాలునీటితో దెబ్బతింటున్న పంటపొలాలు



జాలునీటి మూలంగా పొలాల వద్ద విద్యుద్ఘాతం భయంతో అల్లాడుతున్న రైతులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు మండలాల పరిధిలోని వివిధ గ్రామాల మీదుగా మాడ్గుల మండలం నాగిల్ల వరకు సాగునీటిని అందించేందుకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కెఎల్ఐ డి–82 ఉపకాలువ నిర్మాణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత తమపాలిట శాపంగా మారినట్లు మండల పరిధిలోని నల్లవారిపల్లి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంతో పాటు సమీపంలోని సింగంపల్లి గ్రామ శివారులో కెఎల్ఐ డి–82 ఉపకాలువ నిర్మాణంలో భాగంగా సుమారు అరకిలోమీటర్ మేర బండరాళ్ళు ఉండగా కాలువ నిర్మాణ కాంట్రాక్టర్ బండరాళ్ళను తొలిచి బేస్ నిర్మించకుండ ఆదరబాదరగా బండరాళ్ళపైనే మట్టితో కట్టను నిర్మించాడని వాపోయారు. దీంతో ఈ ఉపకాలువలో నీటి పారుదల ప్రారంభం కావడంతో అరకిలోమీటర్ మేర బండరాళ్ళపై మట్టితో వేసిన కట్ట కుంగి నీరు పెద్ద ఎత్తున దిగువకు జాలువారుతున్నదని, దీంతో తమ పంట పొలాలు పాడుతుండగా జాలునీటితో నిండివున్న తమ పొలాల్లో పశువుల షెడ్లు, డైరీఫామ్స్, వ్యవసాయ విద్యుత్ మోటార్ల వద్ద తరుచూ విద్యుద్ఘాతానికి గురవుతూ తమతో పాటు మూగజీవాలను బిక్కుబిక్కుమంటూ కాపాడుకోవాల్సి వస్తున్నట్లు నల్లవారిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు పేర్కొన్నారు. అంతేగాకుండ కాలువ నిర్మాణ కాంట్రాక్టర్ పలుచోట్ల బండరాళ్ళను సాగునీటి కాలువలో వేయడంతో నీటి పారుదలకు ఇబ్బందిగా మారినట్లు వారు వివరించారు. దీంతో కట్ట కుంగి జాలునీటితో తాము ఎదుర్కొంటున్న సమస్యను చిన్ననీటి పారుదలశాఖ ఏఇ, డిఇఇ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించి పరిష్కారానికి చొరవచూపాలని వేడుకున్నా ఎలాంటి ఫలితం లేకపోగా ఈనెల 25న చిన్ననీటిపారుదల శాఖ ఏఇ మహేందర్‌రెడ్డి తమ పొలాలను సందర్శించి బండరాళ్ళు తొలగించకుండ నిర్మించిన కెఎల్ఐ ఉప కాలువ కట్టను, నీరు జాలువారుతుండడంతో దెబ్బతింటున్న తమ పొలాలను పరిశీలించి వెళ్ళినట్లు వివరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి బండరాళ్ళపై తూతూమంత్రంగా కాలువ కట్టను నిర్మించిన కాంట్రాక్టర్‌పై కఠినచర్యలు చేపట్టేలా చూసి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నల్లవారిపల్లి రైతులు కోరుతున్నారు. కాగా నల్లవారిపల్లి రైతులు జాలునీటితో పడుతున్న ఇబ్బందుల గురించి చిన్ననీటిపారుదలశాఖ ఏఇ మహేందర్‌రెడ్డిని మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా తనకు వారంరోజుల కిందటే బాధ్యతలు ఇచ్చారని, రైతుల వినతిమేరకు తాను కెఎల్ఐ ఉప కాలువను, జాలునీటితో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల అనంతరం సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా రైతుల సమస్యను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.



కాంట్రాక్టర్ బండరాళ్ళను సాగునీటి కాలువలో పడవేసిన దృశ్యం



బండరాళ్ళపై పోతమట్టితో నిర్మించిన కట్టను పరిశీలిస్తున్న ఏఈ మహేందర్‌రెడ్డి

## కొందుర్గు సర్పంచ్‌ను సన్మానించిన డీలర్లు



కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26): కొందుర్గు నూతన సర్పంచ్‌గా గెలుపొందిన తమ తోటి డీలర్ చౌడాపురం ప్రభాకర్‌ను శుక్రవారం కొందుర్గు మండల రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్‌ను, ఉప సర్పంచ్ సి చంద్రశేఖర్‌ను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమ తోటి డీలర్ కొందుర్గు సర్పంచ్‌గా గెలుపొందడం ఎంతో సంతోషకరమని, కొందుర్గు మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దాలని పలువురు రేషన్ డీలర్లు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కొందుర్గు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు, డాక్టర్ పి వెంకటేశ్, డీలర్లు మధుసూదన్‌రెడ్డి, పురుషోత్తంరావు, బాల్‌నర్సింలు, క పద్మ, రాజారత్నం, ప్రకాష్, సిద్దు, ఈ రాధిక, కెకె రమ, రవికుమార్, రాంచంద్రారెడ్డి, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డికి ఘనసత్కారం




మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి , ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి దంపతులకు శుక్రవారం అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలువాల వెంకటయ్యగౌడ్, మల్‌రెడ్డి రఘుకిషోర్‌రెడ్డిలతో కలిసి కొల్కులపల్లిలో సర్పంచ్ దంపతులను అవురుపల్లి మాజీ సర్పంచ్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## గొర్రెలు, మేకలకు నట్టలనివారణ మందులు తాగించాలి : సర్పంచ్ సరికొండ పాండు



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26): పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే నట్టల నివారణ మందులు గొర్రెలు, మేకలకు తాగించాలని సర్పంచ్ సరికొండ పాండు సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం కందుకూరు, రాచులూరు,లేమూరు సెక్టార్‌ల గ్రామాలలో గొర్రెలు, మేకలకు మందుల తాగించారు. ఈసందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ... ప్రతి నాలుగు నెలలకు ఒక సారి నట్టల నివారణ మందులు తాగించడం ద్వారా జీవాలు అనారోగ్యం బారిన పడకుండా గొర్రెలు, మేకలు త్వరగా ఎదుగల కలిగి బలిష్టంగా తయారయి లాభదాయకం అవుతాయని తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ పాండు మాట్లా డుతూ... ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాగంగా 4414 గొర్రెలు, 1298 మేకలు మొత్త 5714 జీవాలకు మందులు అందించినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుమ్మడవెల్లి, లేమూర్, ఆకులమైలారం సర్పంచ్‌లు పల్స మహేష్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, ఏర్పుల నరేష్, వైద్యులు డాక్టర్ షాహిన్ షేక్, సంధ్యారాణి, జేవీఓ శారద,ఎల్ఎస్ఏ జంగయ్య, విఏ అప్సర్,ఆదిల్, రైతులు పాల్గొన్నారు.

## తలారి ప్రేమ్ కుమార్ ప్రీమియర్ లీగ్ సీజన్ ఫస్ట్ టోర్నమెంట్ ముగింపు విజయోత్సవం



గండిపేట్, మేజర్ న్యూస్( డిసెంబర్ 26) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని గంధం గూడా బిఎంఆర్ గ్రౌండ్ లో గురువారం తలారి ప్రేమ్ కుమార్ ప్రీమియర్ లీగ్ సీజన్ ఫస్ట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో విజేతగా డిఎంఆర్ క్రికెట్ గ్రౌండ్ టీం నిలిచింది. విజేతలకు బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం డప్పు నవీన్ కుమార్, సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్, కొరివి గణేష్, రాజారాం, క్రాంతి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, శ్రీకాంత్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గుంటి మహదేవ్‌ని సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26): ఇటీవల జరిగిన తెలంగాణ గ్రామ పంచాయితీ ఎన్నికలలో వనపర్తి జిల్లా నగరాళ గ్రామపంచాయితి సర్పంచ్‌గా గెలిచిన గుంటి మహదేవ్‌ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అతన్ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్ట్యం అందరికి రాదని, వచ్చినపుడు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ వైస్ చైర్మన్ బుదొళ్ల శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, వెంకటేశ్, శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంబాపూర్‌లో మారు మేగిన అయ్యప్ప స్వామి నామస్మరణం

▶▶ మాజీ సర్పంచ్ శ్రావన్‌కుమార్ ఇంట్లో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ ▶▶ పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు





పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 26)ః పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి నామ స్మరణం మారు మేగింది. దీంతో అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలో అయ్యప్ప స్వామి శరణు గోషలు మారుమోగాయి. పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెగోండి శ్రావన్‌కుమార్ సోదరుడు రెగోండి ప్రవీన్‌కుమార్ (కన్యస్వామి) అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మాల దారణ వేసుకున్న అయ్యప్ప స్వాములు, మాజీ స్వాములు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నాం 3గంటల వరకు పడి పూజ జరిగింది. మంబాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెగోండి శ్రావన్‌కుమార్ సోదరుడు రెగోండి ప్రవీన్‌కుమార్ మాలదారణ వేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామిని కీర్తిస్థు స్వాములు భజన కీర్తనలతో శరణు గోషను మార్మోగించారు. రెగోండి శ్రావన్‌కుమార్ సోదరుడు రెగోండి ప్రవీన్‌కుమార్ కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పూజలు గురు స్వామి జగ్గు స్వామితో ప్రత్యేక పూజలు చేయించారు. తాండూరు, పెద్దేముల్, వికారాబాద్, హైద్రాబాద్‌తో పాటు పలు గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గోని అయ్యప్ప పాటలు పాడారు. అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి,పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి ,తట్టెపల్లి పీఏసీఎస్ మాజీ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, పెద్దేముల్, నాగులపల్లి సర్పంచ్‌లు డీవై. నర్సిములు, నాగిరెడ్డి, మంబాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు క్రిషాణరెడ్డి, వీరేశం, శేఖర్, హర్షవర్ధన్‌రెడ్డి, నారాయణ, ప్రకాశం, నర్సిములుతో పాటు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలన్నారు. అయ్యప్ప స్వామి కృపతో అందరు సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం వచ్చిన అయ్యప్ప స్వామి భక్తులకు మాజీ సర్పంచ్ రెగోండి శ్రావన్‌కుమార్ సోదరుడు రెగోండి ప్రవీన్‌కుమార్ (కన్యస్వామి) కుటుంబ సభ్యులు పాదసేవ చేసుకున్నారు.

# స్పీకర్ సతీమణీ స్వర్గీయ గడ్డం శైలజమ్మకు అశృనివాళి...

★ నివాళ్లు అర్పించి,అన్నదానం చేసిన కాంగ్రెస్ నేతలు





వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్ 26)ఃవికారాబాద్ మున్సిపల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైల్వే స్టేషన్ ముందు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి స్వర్గీయ గడ్డం శైలజ 5 వ వర్ధంతి సందర్భంగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శైలజ లేని లోటు వికారాబాద్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కొనియడారు. ప్రసాద్ కుమార్‌కు అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ ముందుకు నడిపించారని స్మరించుకున్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ వి.సత్యనారాయణ, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కిషన్ నాయక్, వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు అనంత రెడ్డి , నర్సింలు, ముత్తార్ షరీఫ్,రెడ్యానాయక్, మురళి, వేణుగోపాల్ రెడ్డి,అసిఫ్,ప్రభాకర్ రెడ్డి, జంగయ్య, యాదగిరి, బందయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాపి రెడ్డి, రమేష్ నాయక్,మిర్యానం సురేష్, రాజు నాయక్, మరియు గజేందర్,అంజయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ...



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) : పోచారం డివిజన్ పరిధి అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం అభ్యున్నతితో పాటు సమాజ శ్రేయస్సుల తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మునిసిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, సంఘం అధ్యక్షులు నల్లవెల్లి రమేష్, ఉపాధ్యక్షులు పసులది మల్లేష్, కార్యదర్శి ధర్నాబోయిన శ్రీనివాస్, కోశాధికారి జవాజి అశోక్, సహాయ కార్యదర్శులు ధర్నాబోయిన ఆనంద్, నల్లవెల్లి ఆనంద్, సలహాదారులు జవాజి బిక్షపతి, నల్లవెల్లి గణపతి, దర్నబోయిన హరినాథ్, పశులాది కుమార్, కార్యవర్గ సభ్యులు ధర్నాబోయిన రాజశేఖర్, చింతకాయల కృష్ణ, నల్లవెల్లి మురళి, గువ్వ రాజు, ఆనంద్ కుమార్, నల్లవెల్లి వినోద్, కీర్తి రమేష్, చెంచల శివ, శ్రీరామ్ శ్రీనివాస్, డి.మహాలింగం, సంగరాబోయిన భరత్ కుమార్, నీలం సతీష్, దండు సాయి కుమార్, గుమ్మడి వినోద్, ధర్నాబోయిన విశ్వ, ముసిరిగారి యశ్వంత్, వెల్డింగ్ కృష్ణ, పోలీస్ బుచ్చన్న, జవాజి కౌశిక్, పశులాడి పవన్, కాట్రపల్లి తరుణ్, అన్నోజిగూడ బీసీ సంఘం నాయకులు యంజాల భాస్కర్ గౌడ్, యంజాల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు చేయూతే భవిష్యత్తుకు పునాది....

★ కీసరగుట్ట టి.జి.ఆర్.ఎస్ – జె.సి.లో రెండు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 26):సర్కారీ విద్యాసంస్థల అభివృద్ధే లక్ష్యంగా, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో అభయ ఫౌండేషన్ (ఎడ్యుకేషన్–సీఎస్ఆర్) మరియు వాలెన్స్ మాలిక్యూల్ (సీఎస్ఆర్) ఆధ్వర్యంలో జిహెచ్ఎంసీ కీసర సర్కిల్ పరిధిలోని కీసరగుట్టలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్లో రెండు నూతన తరగతి గదుల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనుల ద్వారా విద్యార్థులకు ఆధునిక తరగతి గదుల వసతులు కల్పించడంతో పాటు, విద్యా నాణ్యతను మరింత పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. సౌకర్యవంతమైన, ప్రశాంత వాతావరణంలో విద్యాభ్యాసం సాగితేనే విద్యార్థుల ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలచందర్ (అభయ ఫౌండేషన్ ప్రతినిధి), భాగారెడ్డి (వాలెన్స్ మాలిక్యూల్ – సీఎస్ఆర్ ప్రతినిధి) హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,.. ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (అఖిఖీ) కార్యక్రమాలు కీలకమైనవని, విద్యపై పెట్టుబడే సమాజ భవిష్యత్తుపై పెట్టుబడిగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విద్యాసంస్థలకు కొత్త ఊపునిస్తాయని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# కీసరలో నూతన రుద్రాన్స్ ఫ్యాన్సీ సెంటర్ ప్రారంభం...

★ అందరిని అక్కట్టుకునే మహిళల ఫ్యాన్సీ మరియు మ్యాచింగ్ వస్తువులు అందుబాటు ధరల్లో




కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 26):కీసరలో నూతన రుద్రాన్స్ ఫ్యాన్సీ సెంటర్ ప్రారంభమైంది. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సెంటర్లో అన్నిరకాల కాస్మొటిక్, బ్యాంగిల్స్, త్రేడ్ బ్యాంగిల్స్, ఇయరింగ్స్ వంటి ప్రత్యేకంగా అమ్మకం జరుగుతుంది. కీసర ఓల షో రూమ్ ఎదురుగా ప్రోపరేటర్ బెలిదే సంతోష్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్ ను మెడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బిలిదే రమేష్ గుప్త ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రుద్రాన్స్ ఫ్యాన్సీ సెంటర్లో అందరికి అందుబాటు ధరల్లో ఉన్నాయని తెలియజేశారు. యువత ఉపాధి మార్గాలు ఏర్పాటు చేసుకొని స్వతహాగా ఎదుగాలని సూచించారు. కార్యక్రమంలో కీసర గ్రామ మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ్, ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జలాల్ పురం సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, డా. నరహరి, నర్సింహారెడ్డి, కనుకుర్తి కృష్ణ, పలువురు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం....



మొమిన్‌పేట్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ఃమొమిన్‌పేట మండల పరిధిలోని చిన్న కొల్కోంద గ్రామంలో మంగలి అంతమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ మృతురాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కలిసి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల కలిసి మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రాములు, రామచంద్రి, కావలి శీను, యాదవ రెడ్డి, రమేష్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభించిన కడ్తాల్ సర్పంచ్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం పశుసంవర్ధకశాఖ వైద్యులు డాక్టర్ బానునాయక్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి ముఖ్య అతిధిగా హాజరై గ్రామానికి చెందిన గౌర మల్లయ్యకు చెందిన గొర్రెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాను, రమేష్, గణేష్ , జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.



# సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- శిబిరానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న మాడ్గుల మండలంతో పాటు సమీప గ్రామాల ప్రజలు
- నేటితో ఉచితకంటివైద్య పరీక్షలు ముగిసి ఈనెల 29వరకు కొనసాగనున్న కంటి శుక్లాల ఆపరేషన్లు
- " సుంకిరెడ్డి నీవు చల్లంగా వుండాలయ్యా " కంటి శుక్లాల ఆపరేషన్‌లు చేయించుకున్నవారి నోట







మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ , టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారి సహకారంతో ఈనెల 21 నుండి నిర్వహిస్తున్న ఉచిత కంటివైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. గత 6 రోజులుగా కొనసాగుతున్న ఈ శిబిరానికి మాడ్గుల మండలంతో పాటు సమీప మండలాలకు చెందిన వివిధ గ్రామాలు, తాండాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతుండడంతో వాసవీఫంక్షన్‌హాల్ జనసంద్రాన్ని తలపిస్తున్నది. ఈనెల 29వరకు కొనసాగే శిబిరంలో భాగంగా ఈనెల 25న 26న రెండురోజుల్లో 56మంది కంటిశుక్లాల సమస్యతో ఇబ్బందిపడుతున్నవారికి ఉచితంగా ఆపరేషన్‌లు పూర్తిచేయడం జరిగిందని ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా 6రోజులుగా కొనసాగుతున్న కంటి వైద్య శిబిరానికి 4వేల మంది హాజరుకాగా 2672 మందికి ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి 1750మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు వారు వివరించారు. అదేవిధంగా కంటి శుక్లాల సమస్యతో బాదపడుతున్నట్లు 150మందిని గుర్తించి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు వివరించారు. శనివారం నాటితో ఉచిత కంటి పరీక్షలు ముగిసినప్పటికి కంటి శుక్లాల ఆపరేషన్లు ఈనెల 29వరకు కొనసాగుతాయని తెలిపారు. 6వ రోజు ఉచిత కంటివైద్య శిబిరానికి వెయ్యిమంది హాజరుకాగా 650 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 400మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు అందజేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 30మంది కంటి శుక్లాల సమస్యతో ఇబ్బందిపడుతున్నవారిని ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సూధిని జైపాల్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్, యాదయ్య, శేఖర్, శ్రీపతి, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, శ్రీను, భాస్కర్‌లతో పాటు వివిధ ప్రాంతాల ప్రజలు, శంకరా నేత్రాలయ కంటి వైద్యబృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుట్టంపల్లిలో అంగరంగా వైభవంగా బోనాల పండుగ





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:26): మండల పరిధిలోని గుట్టం పల్లి లో శుక్రవారం నాడు అంగరంగా వై బావంగా బోనాల పండుగ జరిపారు. గ్రామ సర్పంచ్ ఈరని జంగయ్య కుటుంబ సభ్యుల తో అతని ఇంటినుండి మేళా తాళాలతో పోచమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం 4. గంటలకు అమ్మవారి ఆలయం చుట్టూ బండ్లు, ట్రాక్ట ర్లు 5 ప్రదిక్షణలు చేశాయి. సాయంత్రం 6 గంటలకు గ్రామములోని అన్నివర్గాల వారు బోనాలు తీరిగాయి అని గ్రామ సర్పంచ్ జంగయ్య తెలిపారు. ప్రతి ఏటా డి శం బర్ నెలలోనే మా గ్రామములో బోనాల పండుగ జరుపుకుంటాము అని ఆయన తెలిపారు. ఈ బోనాల పండుగ రాష్ట్ర ములోనే ఈ బోనాల పండుగ ఈ నెలలో మా గ్రామములో జరుపుతారని ఆయన తెలిపారు. మరియు వచ్చే జనవరి నెలలో మాగ్రామ గుట్టం దగ్గర వారం రోజుల పాటు జాతర జరుగుతుంది అని సర్పంచ్ జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగారి జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్న శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ యువ నాయకులు పెద్ద కుర్వ. మల్లేశ్, గూడూరు పెద్ద రాంరెడ్డి, బండి గోపాల్, బండి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ బండి నిర్మల, వేణు గౌడ్, శివరములు గౌడ్, రవీందర్ గౌడ్, పి. కే. నర్సింలు, నర్సింహులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి పల్లి నర్సింహులు గౌడ్, ఉపాధ్యక్షుడు మల్లేశ్, పి కే రమేశ్, మాజీ ఎం పి టి సి పులిమద్ది గోపాల్, గణేశ్, జి. సంజీవ రెడ్డి, క్.. శ్రీనివాస్, సి కే శేకర్, జి. చిన్న రాంరెడ్డి వెంకటరెడ్డి, ఈ. చిన్న చెన్నయ్య, ఈ. గోపాల్, టి. గోపాల్ రెడ్డి, జి. సురేందర్ రెడ్డి, కోర్టు సుపరిండెంట్ బి. జంగయ్య, కే. హరి, గ్రామ ఉప సర్పంచ్ రజనీ కాంత్ గౌడ్, నవీన్ గౌడ్, దేవేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, కే. మల్లేశ్ ముదిరాజ్, మీసాల సత్యం, ఎస్. శ్రీనివాస్, సుం డు మల్లేశ్, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వీరేందర్‌గౌడ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం చేవెళ్ల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఛత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటం అందజేశారు. బీజేపీ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న తూళ్ల వీరేందర్‌గౌడ్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు ఉన్నత పదవులు జరుపుకుని పార్టీ పటిష్టకు పాటుపడేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాందించాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణాగౌడ్, యువనాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు పత్తి సత్యనారాయణ, బొబ్బిలి కుమార్‌గౌడ్, కృష్ణమోహన్, వడ్డే రాంచంద్రయ్య, నహీంభాయ్ తదితరులు ఉన్నారు.



# వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా తన నివాసంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి మీ సేవలు ఎంతగానో అవసరమని గుర్తు చేశారు.

# పశువుల పెంపకందారులు నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి



మంచాల, మేజర్ న్యూస్,( డిసెంబర్ 26) :మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం ఆగపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్కుమాల ఉమా, ఉప సర్పంచ్ యాట రమేష్ ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ పశువుల పెంపకం దారులు ప్రతి ఒక్కరు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పేగు పురుగుల వల్ల పశు మల ఆరోగ్యం దెబ్బతిని బరువు తగ్గడం, పిల్లల మరణాలు సంబవించడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. రైతులు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి డీవార్మింగ్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. సుధ, సిబ్బంది శ్రీశైలం, గోపాలమిత్ర బాబు, రైతులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా...

**షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**



షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి, బోడంపహాడ్, తాళ్లపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి పర్యటించారు. తాళ్లపల్లి లో కూకట్పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు తండ్రి సాములయ్య,మన్మర్రి లో టిఆం ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డి కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి, బోడంపహాడ్ లో సుధాకర్ రెడ్డి బంధువు గూడూరు రాంరెడ్డి, బాలకృష్ణ తండ్రి మల్లయ్య మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమం లో ఆయా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## అభినందన సభలో పాల్గొన్న.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 26):కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అనూష మేఘరాజ్ ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా హాజరైన.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలో ఈ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.గ్రామ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.అనంతరం నూతన సర్పంచ్ అనూష మేఘరాజ్ మాట్లాడుతూ..తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని కోరారు.మా గ్రామ పంచాయతీకి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యేని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ సొసైటీ చైర్మన్ లు సతీష్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సర్పంచులు కాటం రామచంద్రయ్య,నారాయణ, మాజీ సొసైటీ డైరెక్టర్ రాము, పరశురాం,గోపాల్,భాస్కర్ వివిధ గ్రామాల ఉపసర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూము కుంట డివిజన్ పేరు మార్చొద్దు..! - అఖిలపక్షంగా ఏకగ్రీవ తీర్మానం

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 26)ః జీహెచ్ఎంసీ పరిధిలోకి విలీనమైన మల్కాజిగిరి జోన్, కీసర సర్కిల్‌లోని తూము కుంట (300) డివిజన్ పేరును ఎట్టి పరిస్థితుల్లో మార్చొద్దని తూము కుంట అఖిలపక్ష నాయకులు, యువకులు, ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణలో భాగంగా తూము కుంట మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేసి, మల్కాజిగిరి జోన్ కీసర సర్కిల్‌లో 300వ డివిజన్‌గా “తూము కుంట” అని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. అయితే అభ్యంతరాల స్వీకరణ సమయంలో 300వ డివిజన్‌కు వేరే పేరు ప్రతిపాదించినట్లు వార్తల్లో రావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తూము కుంట మున్సిపాలిటీగా కొనసాగిందని, డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు తూము కుంట కేంద్రంగా ఉందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉండటం, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఇక్కడే ఉండటం, చారిత్రక నేపథ్యం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని 300వ డివిజన్ పేరును యథావిధిగా “తూము కుంట”గానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్



అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిలను తూము కుంట పట్టణ ప్రజలు, నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బి. రాజు యాదవ్, టి.ఆర్. రవీందర్ గౌడ్, ఎన్. రవీందర్ గౌడ్, నోముల శ్రీనివాస్ రెడ్డి, ఎం. దయానంద్, ఆర్. ప్రవీణ్ గౌడ్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు చైతన్యవంతులుగా పనిచేసుకోవాలి...

### ★ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్



చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 26): తెలంగాణ రాష్ట్ర సర్పంచ్లుకు తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ తరపున మందిపాల్ వెంకట్ శుభాకాంక్షలు తెలుపుతూ...సర్పంచులు రాజకీయాలకు అతీతంగా జనవరిలో మండల, జిల్లా, రాష్ట్ర సంఘాలు ఏర్పాటు చేసుకొని గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం 50 శాతం నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని,అభివృద్దే ద్యేయంగా సర్పంచులు పనిచేయాలి అని ప్రెస్ మీట్ ద్వారా తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ సర్పంచులను కోరడం జరిగింది.మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ఇంకా కలలుగానే మిగులుతుంది అని తెలంగాణా పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ అన్నారు. మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ఫలితాల అనంతరం రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ మాట్లాడుతూ...మునుపెన్నడూ లేని విధంగా యం.పి,యం.యల్.ఏ ఎన్నికల కు ధీటుగా అభ్యర్ధులు గెలుపు కొరకు ఖర్చు చేశారని పల్లెలకు ఇది మంచి పరిణామం కాదని అభిప్రాయ పడ్డారు. మందు, మాంసం, డబ్బు విచ్చలవిడిగా గ్రామంలో బహిరంగంగా పంపిణీ జరుగుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకున్న పాపానపోలేదు అని అన్నారు.దీనివలన అభ్యర్థులు ఆర్థికంగా నష్టపోయి చివరకు కుటుంబాలు వీదిన పడిన దాఖలాలు ఎన్నో ఉదాహరణలు మన కళ్ళముందు కనిపిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం దీనిని పరిగణలోకి తీసుకోక పోవడం శోచనీయం అన్నారు.గ్రామ అభివృద్దే ధ్యేయంగా, విజయమే పరమావధిగా డబ్బును లెక్క చేయకుండా సర్పంచులు, వార్డ్ మెంబర్స్ ఎంతో ఉత్సాహంగా ఎన్నికలలో పాల్గొన్నారు అని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ తన సుదీర్ఘ ప్రసంగంలో అభిప్రాయ పడ్డారు.అయితే ప్రభుత్వం దీనిని గమనంలో తీసుకుని అభ్యర్ధుల ఆసక్తిని గమనించి స్థానిక సంస్థల ప్రతినిధి గా గెలిచిన అనుభవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ లకు బడ్జెట్ లో నేరుగా 50 శాతం నిధులు కేటాయించి సర్పంచులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం అనంతరం ఏనాడు ఏ ముఖ్యమంత్రి పంచాయతీ లకు బడ్జెట్ లో నేరుగా నిధులు కేటాయించలేదని అన్నారు.చట్టాలు చెపుతున్నా, రాజ్యాంగం మొత్తుకుంటున్నా ముఖ్యమంత్రులు గ్రామ పంచాయతీలను పెడచెవిన పెట్టి సర్పంచులను గ్రామంలో ఉత్సవ విగ్రహంలా ఉంచారు అన్నారు. దీనికి భిన్నంగా నేటి ముఖ్యమంత్రి 73,74 రాజ్యాంగ సవరణ ప్రకారం ఆర్టికల్ 2492 లో 11 వ షెడ్యూల్ లో పొందుపరచిన 29 అంశాలను పంచాయతీలకు బదలాయించాలని డిమాండ్ చేశారు. విధులు, నిధులు, అధికారాలతో పాటు బడ్జెట్ లో సింహ భాగం పంచాయతీ లకు నిధులు కేటాయించి దేశంలో నే ఆదర్శ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ముందు వరుసలో నిలబడాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కోరుకుంటుంది అని మందిపాల్ వెంకట్ అన్నారు.గ్రామాలలో గ్రామ ప్రజలు సర్పంచులుగా,వార్డు మెంబర్లుగా గెలిపించినందుకు గ్రామంలో ప్రజలకు ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో సర్పంచులు అభివృద్ధి పనులు పూర్తి చేస్తే నేటికి బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు ఎన్నో గత అనుభవాలు ఉన్నాయి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభల ద్వారా రాష్ట్రంలో ఉదహరించారు.అయినా నేటికి ఇంకా పాత సర్పంచులకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి అన్నారు.ఇలాంటి దుస్థితికి నేటి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాకుండా చూడాల్సిన భాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఉందని తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ ప్రెస్ మీట్ ద్వారా అన్నారు.

# గాలిపటం మాంజా మృత్యుపాశం.....!

### ★బైక్‌పై వెళ్తున్న జశ్వంత్ రెడ్డికి మాంజా తగిలి మెడపై తీవ్ర గాయం



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్,26): గాలిపటం మాంజా మరోసారి ప్రాణాలకు ముప్పుగా మారింది. మేడ్చల్ జిల్లాలో బైక్‌పై వెళ్తున్న యువకుడికి చైనా మాంజా తెగి మెడకు తీవ్ర గాయం కావడంతో 19 కుట్లు వేయాల్సి వచ్చింది. ఈ ఘటన కీసర ప్రాంతంలో కలకలం రేపింది.మల్కాజిగిరి జోన్, కీసర సర్కిల్, కీసర డివిజన్ పరిధిలోని మల్లిఖార్జున నగర్ కాలనీలో శుక్రవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుడు పినింటి సుధాకర్ రెడ్డి కుమారుడు జశ్వంత్ రెడ్డి బైక్‌పై వ్యవసాయ పొలం వద్దకు వెళ్తుండగా, గాలిలో ఉన్న గాలిపటం మాంజా అకస్మాత్తుగా అతని మెడకు చుట్టుకుంది. పదునైన మాంజా గొంతులోపలికి కోసుకుపోవడంతో యువకుడు రోడ్డుపైనే కుప్పకూలిపోయాడు.

తీవ్రంగా గాయపడిన జశ్వంత్ రెడ్డిని స్థానికులు వెంటనే కీసరలోని నితిన్ హాస్పటల్‌కు తరలించారు.అక్కడ వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసి మెడకు సుమారు 19 కుట్లు వేశారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో కీసర ప్రాంతంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. కొందరు దుకాణదారులు దొంగచాటుగా చైనా మాంజాను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, వాణిజ్య శాఖలు, అలాగే జిల్లా యంత్రాంగం సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టి అక్రమ మాంజా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నిషేధిత చైనా మాంజాను పూర్తిగా అరికట్టకపోతే మరిన్ని ప్రాణాపాయాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# చైనా మాంజదారం వాడొద్దు....

### ★పతంగులను ఖాళీ ప్రదేశాల్లో ఎగురేద్దాం...సంక్రాంతిని సందడిగా చేసుకుందాం

### ★కీసర మండల బిజెపి అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్



కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 26) : సంక్రాంతి పురస్కరించుకుని యువత ఎగురవేసి పతంగులు ఖాళీ ప్రదేశాల్లో నుండి ఎగురవేస్తూ వేడుకలను సందడిగా జరుపుకోవాలని కీసర మండల బిజెపి అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. హిందు పండుగల్లో మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతికి ఓ ప్రత్యేక స్థానం ఉందని ఆయన గుర్తు చేశారు. పండుగ సందడిగా, ఆనందంగా ఉండాలి కానీ ఏ కుటుంబంలో అపశృతి కలగకుండ చూసుకోవాలన్నారు. సంక్రాంతి లో భాగంగా యువత పెద్ద ఎత్తున్న నెల ముందు నుండే పతంగులను పోటాపోటీగా ఎగురవేస్తుండటం జరుగుతుందని కానీ ప్రహరీ లేని భవనాలు, విద్యుత్ తీగల కు దెగ్గరగా ఉండే ప్రదేశాల నుండి ఎగిరవేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయనే విషయం గమనించాలన్నారు.

★చైనా మాంజతో కీసరలో ప్రమాదం.....చైనా మాంజ దారంను ప్రభుత్వం నిషేదించిన కూడా అక్రమంగా కొందరు దుకాణదారులు విక్రయాలు జరుపుతున్నారని మండల బిజెపి అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్ వాపోయారు. దాని ప్రభావం గమనించని యువత సరదాల కోసం కొనుగోలు చేసి పతంగులు ఎగురవేస్తే అవి తెగి రోడ్లపై, చెట్లపై వేలాడుతున్నాయని అన్నారు. దాంతో వాహనదారులకు తెలియని ప్రమాదాలు జరుగుతున్నాయని నేడు కీసరలో 17సంవత్సరాల వయస్సు కలిగిన పిన్నింటి జశ్వంత్ రెడ్డి మాంజ దారం గొంతు భాగంలో తెగి 12కుట్ల వరకు పడిన సందర్భం గుర్తుచేశారు. పోలీస్ అధికారులు ఈ విషయంలో నిఘా ఏర్పాటు చేసి మాంజాదారం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.

## సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి బర్త్ డే విషెష్ చెప్పిన శ్రీనివాస్ రెడ్డి

### ★వేం నరేందర్ రెడ్డిని కలిసిన బుయ్యని



తాండూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ఃతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడైన (ప్రజా వ్యవహారాలు )చూసే వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం నాడు పలువురు నేతలు, తదితరులు పెద్ద ఎత్తున బర్త్ డే విశేష్ చెప్పారు. ఇందులో భాగంగానే తాండూరు కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మరియు ఆర్ బీ ఓ ఎల్ ప్యాక్టరీ సీఈఓ ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. శ్రీనివాస్ రెడ్డి కలువగానే వేం నరేందర్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా శ్రీనివాస్ రెడ్డి ని పలుకరించారు. దింతో శ్రీనివాస్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి కీ జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.



## వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వజ్రేష్ యాదవ్

### సీఎం రేవంత్ రెడ్డికి అండగా నిలుస్తున్న సలహాదారుడికి అభినందనలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్,26): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అనునిత్యం అండగా నిలుస్తూ ప్రజా ప్రభుత్వానికి దిశానిర్దేశం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజాహిత కార్యక్రమాల అమలులో ఆయన సలహాలు మరింతగా కొనసాగాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ద్వారపల్లి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉలిక్కిపడ్డ తాండూరు...!


మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిఐజి చౌహాన్.

- గొడవ ఆపేందుకు వెళ్లిన వ్యక్తిని హత్య చేసిన వైనం
- సంబంధం లేని వ్యక్తి ప్రాణం తీసిన పాత కక్షలు
- కేసును స్వయంగా పర్యవేక్షించిన డీఐజీ ఎల్ఎస్ చౌహాన్
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాతో కలిసి వివరాలు వెల్లడించిన డిఐజి
- కేసులో ఆరుగురు నిందితుల రిమాండు
- కేసును ఛేదించిన పోలీసులకు అభినందనలు

యాలాల, మేజర్ న్యూస్:(డిసెంబర్26):మండల పరిధిలోని రాజీవ్ కాలనీలో జరిగిన కత్తిపోట్ల ఘటన ఉలికిపాటుకు గురి చేసింది. ఈ ఘటనపై స్వయంగా తెలంగాణ రాష్ట్ర డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ తాండూరును సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించారు.కలకలం రేపిన కేసులో ఆరుగురు నిందితులను రిమాండుకు తరలించినట్లు వెల్లడించారు.తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామానికి చెందిన గోపాల్, తాండూరు పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన కిట్టుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. గోపాల్ కిట్టును చంపాలని పథకం వేసుకున్నాడు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం వేళ గోపాల్ తన వెంట కత్తి తెచ్చుకున్నాడు. రాజీవ్ కాలనీ సమీపంలో ఉన్న గోపాల్ అతని అనుచరులు ఇందిరమ్మ కాలనీకి చెందిన శెట్టి కేర్ల ఆదర్,ఖాంజాపూర్ కు చెందిన మద్దూరు అనిల్,కుర్వ ప్రవీణ్, ఇందిరమ్మ కాలనీకి చెందిన చిన్నగళ్ల క్రిష్ణ,హన్మంతూరు ప్రశాంత్ లతో కలిసి కిట్టుపై దాడి చేసేందుకు యత్నించాడు.కిట్టు అక్కడే ఉన్న నూర్ హైమద్ (60) కు చెందిన చికెన్ షాపులో దూరి షెటర్ వేసుకున్నాడు.వెంటనే లోపలికి వెళ్లేందుకు యత్నించిన గోపాల్ ను నూర్ హైమద్ అడ్డుకోవడంతో అదే కోపంలో కత్తితో నూర్ హైమద్ పై దాడికి పాల్పడ్డాడు.కత్తి పోట్లకు గురైన నూర్ హైమద్ తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడే ఉన్న కుమారుడు అబు సుఫియాన్ కూడా గోపాల్ ను నిలదీయడంతో అతనిపై కూడా దాడికి యత్నించాడు.స్థానికుల రాకతో గోపాల్ అక్కడి నుంచి పరారయ్యాడు. గమనించిన స్థానికులు తండ్రి, కుమారులను తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నూర్ హైమద్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు. కుమారుడు అబు సుఫియాన్ ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రేంజ్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ జిల్లా ఎస్పీ స్నెహ మెహ్రాతో కలిసి పరిస్థితిని సమీక్షించారు.జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, పట్టణ సీఐ సంతోష్ కుమార్,యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి వారి బృందాలతో విచారణ ముమ్మరం చేశారు. వ్యక్తి హత్యకు కారకుడు అయిన గోపాల్ తో పాటు మిగతా 5గురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండుకు తరలించడం జరిగిందని డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ మీడియాకు వెల్లడించారు. కిట్టుకు,గోపాల్ కు మధ్య పాత పగలు ఉండడంతో అతన్ని హత్య చేయాలని భావించాడని, మధ్యలో నూర్ హైమద్, ఆతని కుమారుడు అబు సుఫియాన్ రావడంతో వారిపై దాడికి పాల్పడినట్లు వివరించారు. తాండూరు ప్రాంతంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కేసులో ఉత్తమ పనితీరును కనబరిచిన సిబ్బందిని అభినందించారు.


మృతి చెందిన నూర్ హైమద్.

## కాంగ్రెస్‌తోనే గిరిజన తండాల అభివృద్ధి..

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన దీప్లా నాయక్ తండా సర్పంచ్ అంజలి భరత్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26):కాంగ్రెస్ తోనే గిరిజన తండాల అభివృద్ధి జరుగుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని దీప్లా నాయక్ తండా సర్పంచ్ అంజలి భరత్ నాయక్ వార్డు మెంబర్ లతో సహ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యహరిచంద్ర, తండా నాయకులు నర్సింగ్ రాథోడ్, గోపాల్, రవి, బోత్య, బాన్య, లక్ష్మణ్, శంకర్, హన్మె తదితరులు ఉన్నారు.

## తొలగించిన ముసుగు

సూర్య ఎఫెక్ట్


సూర్య కథనానికి స్పందించి రాజీవ్ గాంధీ విగ్రహానికి ముసుగు తొలగించిన పంచాయతీ సిబ్బంది

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) : మండలంలోని నోముల గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పంచాయతీ ఎన్నికల సందర్భంగా వేసిన ముసుగును పంచాయతీ సిబ్బంది శుక్రవారం తొలగించారు. పంచాయతీ ఎన్నికలు ముగిసి ఎన్నికల కోడ్ ఎత్తి వేసిన ప్పటికీ అధికారులు ముసుగును తొలగించ పకపోవడంపై గురువారం సూర్య మేజర్ న్యూస్‌లో "కోడ్ ముగిసినా.. ముసుగు తొలగలే" అనే శీర్షిక కథనాన్ని ప్రచురితం చేశారు. స్పందించిన అధికారులు రాజీవ్ గాంధీ విగ్రహానికి ముసుగుతొలగించారు. ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్‌కు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.


సూర్యలో ప్రచురితమైన కథనం

సూర్య
26 Dec 2025 - Page 10

కోడ్ ముగిసినా.. ముసుగు తొలగలే

### రాజకీయాలు ఎన్నికల సమయంలోనే....

# మొగిలిగిద్ద గ్రామ అభివృద్ధి నా బాధ్యత

### మొగిలిగిద్ద సర్పంచ్, వార్డు సభ్యులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 26 ) :రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలోనే అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామ నూతన సర్పంచ్ బుగ్గ కృష్ణ, ఉప సర్పంచ్ రాము తదితరులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పట్టణంలోని ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలిసి గ్రామ అభివృద్ధి అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా అందించడమే తమ ముఖ్య ఉద్దేశ్యం అని, సర్పంచులు ఏ పార్టీ నాయకులు గెలిచిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఏమాత్రం సందేహ పడరాదని, గ్రామాల అభి వృద్ధికి అందరికి సహకరిస్తాను అని, అభివృద్ధి ప్రణాళికలతో తనను ఎప్పుడైన కలవచ్చు అని, చారిత్రాత్మక గ్రామం మొగిలిగిద్ద అభివృద్ధి తన బాధ్యత అని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి అభివృద్ధికి నిధులు కేటాయించారని సీఎం సూచించిన విధంగానే గ్రామంలో అభివృద్ధి చేద్దాం అని స్పష్టం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులను ఎమ్మెల్యే సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాము, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

### మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన పీసరి మహిపాల్ రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 26):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి, బొకే అందజేసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరింతగా రాణించాలని, రాష్ట్ర అభివృద్ధికి తన అనుభవం, సేవలు ఇంకా విస్తృతంగా అందించాలని ఆకాంక్షించారు.

## నేషనల్ రైఫిల్ షూటింగ్‌కు ఎంపికైన ముస్తఫాను సన్మానించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 26): పరిగి పట్టణానికి చెందిన మిర్జా ముస్తఫా బేగ్ నేషనల్ రైఫిల్ షూటింగ్‌కు అర్హత సాధించిన సందర్భంగా శుక్రవారం పటానికి ఎమ్మెల్యే నివాసంలో పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బోపాల్‌లో జరిగిన 68వ నేషనల్ రైఫిల్ షూటింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసి జాతీయ స్థాయికి చేరిన ఈ పోటీలో దేశవ్యాప్తంగా సాయుధ దళాలు, పారసేవలు, ప్రభుత్వ విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 6 వేల మంది షూటర్లు పాల్గొన్నారని అందులో మన ప్రాంత వాసి రాణించడం గొప్పవిషయమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## కంకల్ సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 26): పూడూర్ మండల పరిధిలోని రాకంచెర్ల దేవాలయ సమీపంలో కంకల్ గ్రామ సర్పంచ్ వీరేశంను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శాలువా పూలమాలతో సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కంకల్ సర్పంచ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి, తమకు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం,సురేష్, వార్డ్ నెంబర వ్లు ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్....



పరిగి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 26):పరిగి మున్సిపల్ పట్టణంలోని ఖాన్ కాలనీలో రూ.9లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ 4రోడ్డు పనులను శుక్రవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే మున్సిపల్ లో పలు అభివృధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సుమారు రూ.50 కోట్ల రూపాయలతో రోడ్లకు మరియు మురుగు కాలువలకు నిధులు మంజూరు అయ్యి టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు నట్టల నివారణ మందులు తప్పకుండా వేయించాలి : గోపాల్‌పూర్ ఉప సర్పంచ్ జైపాల్‌రెడ్డి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 26): మూగ పశువులకు నట్టల నివారణ మందులు తప్పకుండా వేయించాలని పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ ఉప సర్పంచ్ జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రసిడెంట్ మహేష్‌లు అన్నారు. శుక్రవారం గోపాల్‌పూర్ గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని వారు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోర్రెలకు, మేకలకు, పశువులకు నట్టల నివారణ మందులు తప్పకుండా వేయించాలన్నారు.జీవాలల్లో నట్టల బెడద సర్వసాదారణ మన్నారు.నట్టల నివారణ మందులు వేయడంతో జీవాల్లో ఎదుగుదల ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వార్డు సభ్యులు నర్సిములు, బోయిని జర్నప్ప, బోయిని శివకుమార్, ఓగ్గు ఆశోక్, ఓగ్గు గోపాల్, కుర్వ బిచ్చప్ప, పశువైద్య సిబ్బంది శేఖర్ , శివప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు,.

## పూడూరు- కిష్టాపూర్ డివిజన్ ఏర్పాటు హర్షణీయం

### ★ గ్రామ ప్రజల అభీష్టానికి ప్రభుత్వం గౌరవం

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 26): పూడూరు గ్రామ ప్రజల అభీష్టం మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ల పేరు మార్పు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కిష్టాపూర్ డివిజన్‌ను పూడూరు?కిష్టాపూర్ డివిజన్గా పేరు మార్చుతూ ఫైనల్ గెజిట్ విడుదల చేయడం పట్ల పూడూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామస్తుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం, చీఫ్ సెక్రటరీ స్థాయిలో నిర్ణయం తీసుకుని డివిజన్ పేరును మార్పు చేయడం ఆనందకరమని వారు తెలిపారు. కిష్టాపూర్ వాసుల అభ్యంతరాలను కూడా దృష్టిలో పెట్టుకొని, సమన్వయంతో పూడూరు?కిష్టాపూర్ పేరుతో డివిజన్ వార్డును ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామస్తులు మాట్లాడుతూ,... మొదట కిష్టాపూర్ పేరుతో ఏర్పాటు చేసిన వార్డుపై పూడూరు గ్రామస్తులు వ్యక్తం చేసిన అభ్యంతరాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, అందరికీ ఆమోదయోగ్యంగా పూడూరు కిష్టాపూర్ డివిజన్‌గా నిర్ణయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డు ఏర్పాటు ప్రక్రియకు సహకారం అందించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ కంభం వెంకట్ రాజ్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో గొంగళ్ల సత్యనారాయణ రెడ్డి, సింగరేణి పోచయ్య, గొంగళ్ల శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాబు యాదవ్, కోలా స్రవంతి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ నీరుడి రఘు, పుట్నాల నర్సింహ, తుపాకుల కృష్ణ, యాటవెల్లి హన్మంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

### ★పిఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

### ★భోజ్యా నాయక్ తాండ సర్పంచ్ శాంతి గోపాల్‌కు సన్మానం





బషీరాబాద్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 26):కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తెలిపారు.బషీరాబాద్ మండల పరిధిలోని బోజ్యా నాయక్ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ రెండవసారి గెలిచిన శాంతి గోపాల్ విజయోత్సవ సభ సందర్భంగాఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకత్వంలోనే అన్ని గ్రామాలకు అభివృద్ధి పదంలో తీసుకువెళ్లే బాధ్యత నాయకులపై ఉందన్నారు.మండల వ్యాప్తంగా గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డ్ మెంబర్లకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూర్ ఆలయ కమిటీ చైర్మన్ నర్సింలు, ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తున్నది కమ్యూనిస్టు పార్టీలే :సీపీఐ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) : దేశంలో పాలక పార్టీలు ఎన్ని మారినా ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు తీసుకెళ్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ ఆవిర్భావానికి వందేళ్లు పూర్తైన సందర్భంగా శుక్రవారం నిర్వహించిన శత జయంతి వారోత్సవాల్లో భాగంగా వారు మాట్లాడారు. ఈ సందర్భంగా అన్నోజిగూడ కేఎల్ మహేంద్రనగర్, కాచవాని సింగారం, ఎదులాబాద్ గ్రామాల్లో సీపీఐ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సీపీఐ పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన పార్టీగా, రైతులు, కార్మికులు, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు సాగించిన చరిత్ర సీపీఐదేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయమే లక్ష్యంగా సీపీఐ ముందుకు సాగుతోందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులోనూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి సయ్యద్ ఖధీర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎన్.సదాశివ, నాయకులు కృష్ణయ్య, మురళి, ధనుంజయ్య, శ్రీనివాస్, లక్ష్మి, సరిత, కుమార్, ప్రమీల, పాండు, రాములు, రామచంద్రయ్య, శంకరయ్య, రాజు, ఎం.ఎన్.చారీ, బుల్లిబాబు, ఐలయ్య, అజయ్, సాలర్, సాధిక్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ షాకోట్‌లో జరగబోయే గాయత్రి మహా యజ్ఞానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) బండ్లగూడ జాగిర్ సర్కిల్ 123 పరిధిలోని హైదర్ షాకోట్ లో ఈ నెల 28వ తేదీ ఆదివారం జరగబోయే గాయత్రి మహా యజ్ఞానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ న.. లోక కళ్యాణార్థం నిర్వహించే గాయత్రి మహా యజ్ఞంలో పాల్గొనాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ గాయత్రి మహా యజ్ఞ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వీరేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ







మహేశ్వరం, మేజర్‌న్యూస్( డిసెంబర్ 26):భారతీయ జనతపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తుక్కుగూడలోని తన నివాసంలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో చేరుకుని పుష్పగుచ్చం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాణిక్యమ్మగూడ మాజీ సర్పంచ్ మాసారం చంద్రయ్యగౌడ్, జిల్లా కిసాన్‌మోర్చ ప్రధానకార్యదర్శి, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్,మహేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు టి.యాదీష్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్‌లు బోధ యాదగిరిరెడ్డి, కొప్పుల పద్మ శివయ్యగౌడ్ జాపాల భావనసుధాకర్,బాకి విలాస్, మాజీ ఎంపీటీసీ మధుమోహన్ గుప్త, మండల ప్రధానకార్యదర్శి శ్రావణ్, నోముల ఉపసర్పంచ్ దుర్గేష్, మునావత్ దేవేందర్ నాయక్, నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కడ్తాల్ 2వ వార్డులో నీటిసమస్య పరిష్కారానికి సర్పంచ్ భిక్షపతి హామీ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): కడ్తాల్ గ్రామపంచాయతి 2వ వార్డులో ప్రజలు నీటి సమస్యతో బాదపడుతున్నట్లు 2వ వార్డుసభ్యురాలు నూర్జహాన్ బేగం సర్పంచ్ రాయికంటి బిక్షపతికి వివరించారు. దీంతో స్పందించిన ఆయన కాలనీని సందర్శించి నీటి ఇబ్బందుల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి కొత్తబోర్ వేయిస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెరుమాళ్ళ లక్షమమ్మమల్లయ్య, కర్రోళ్ళ కృష్ణవేణి రమేష్ కళ్యాన్‌కర్ భానుకిరణ్, ఎర్రోళ్ల యాదయ్య, జంగయ్య, శ్రీశేలం, మహేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, నర్సింహా, కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా...

### షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి, బోడంపహాడ్, తాళ్లపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి పర్యటించారు. తాళ్లపల్లి లో కూకట్పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు తండ్రి సాములయ్య,మన్మర్రి లో టిఆర్ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డి కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి, బోడంపహాడ్ లో సుధాకర్ రెడ్డి బంధువు గూడూరు రాంరెడ్డి, బాలకృష్ణ తండ్రి మల్లయ్య మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి ఉత్సవాలకు ఆహ్వానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26): ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా పురానాపూల్, జియాగూడ రంగనాథ స్వామి ఆలయంలో నిర్వహించే వైకుంఠోత్సవములకు జల్ పల్లి నాయకులను ఆహ్వానించిన సామాజిక సంఘకర్త ఘనటే రాజు. ఈ మేరకు శుక్రవారం జిహెచ్ఎంసి జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్ కు, రాజు ఆహ్వాన పత్రిక అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జియాగూడ రంగనాథ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని, ఉత్సవాలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, రంగనాథ స్వామి ఆశీస్సులు పొందగలరని కోరారు.

## భారత కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి

–ఘనంగా శత జయంతి ఉత్సవాలు –సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) ః చేవెళ్ల నియోజకవర్గంలో సీపీఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని భూపోరాట కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా చేవెళ్ల మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చేవెళ్లలోని భూపోరాట కేంద్రంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, సీపీఐ జిల్లా కార్యవర్శి వడ్ల సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రామస్వామి సీపీఐ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ పార్టీ తరపున గెలిచిన వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.... 100సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటం చేసిన ఘనత సీపీఐ పార్టీదన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసింది ఎర్రజెండా అని, భూమి కోసం భుక్తి కోసం నిరంతరం బడుగు, బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసింది ఎర్ర జెండా అని కొనియడారు. ఈకార్యక్రమంలో బీకేఎం జిల్లా అధ్యక్షులు జె.అంజయ్య, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గీతా కార్మికుల నాయకుడు ఎం.సుధాకర్‌గౌడ్, ఇంచార్జీ జిల్లా అధ్యక్షులు ఎండి మక్బుల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ః మున్సిపాలిటీలను జిహెచ్ఎమ్‌సిలో వీలినం చేసేటప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌ను ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కనీసం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలను, 51 గ్రామ పంచాయితీలను జిహెచ్ఎమ్‌సిలో విలీనం చేయాలని జిఓ. 264 విడుదల చేయడం సరైన పద్దతి కాదని అన్నారు. ప్రజల నుండి అభ్యంతారాలు కోరగా 5935 అభ్యంతరాలు రాగా సరైన కారాణాలు చూపకుండా 4891 అభ్యంతరాలను తిరస్కరించడం భావ్యం కాదని ప్రజలు గొగ్గొలు పెడుతున్నారని తదితరులు పాల్గొన్నారు.

## ఏస్తు క్రీస్తు బోధనలు అందరికి ఆదర్శం

★సర్పంచ్ కొంతం సబిత యుగేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26): ఏస్తుక్రీస్తూ బోధనలు అందరికీ ఆదర్శనీయమని సర్పంచ్ కొంతం సబితా యుగేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాచుపల్లి క్రిస్మస్ పర్వదిన వేడుక లను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ...ఏసు ప్రభువు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగిరిశెట్టి నరేష్, వార్డు సభ్యులు ఎర్ర ప్రమీల, ఇస్తారి అనిత, ఎగిశెట్టి రాజు దువ్వాసి నర్సింహ, చెవులపల్లి కృష్ణ,ఎర్ర మాన స, మద్దెల శాంతమ్మ, పాస్టర్ భాస్కర్, మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్, మాజీ సర్పంచ్ ఆరోగ్యరెడ్డి, దొడ్డ కీర్తి కుమార్‌రెడ్డి, మద్దెల శ్రీశైలం, పెద్దిగాని శ్రీశైలం, మహేందర్, రజిత,చర్చి సభ్యులు పాల్గొన్నారు.



కందుకూరు మండలం కొత్తూరులో చెన్నకేశ్వర్ గురుస్వామి స్వగృహంలో చండిహోమం, అయ్యప్ప పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు రామ్ పంతులు,సన్నిదానం గురుస్వామి ఏ.కుమార్ గురుస్వామి,అయ్యప్ప మాలధారణ స్వాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మేజర్‌న్యూస్, కందుకూరు

# వెంకట్‌రెడ్డి పల్లి గ్రామ సమస్యలపై సర్పంచ్ దృష్టి...

▶▶ విద్యుత్ అధికారులతో చర్చ.. సమస్యను పరిష్కరించాలంటూ వినతి... ▶▶ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యుత్ అదికారుల సమావేశంలో కరెంటు సమస్య



ఫరూఖ్‌నగర్ , మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 26 ) : గ్రామ అభివృద్ధి తన బాధ్యత అని సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటునేందుకు కృషి చేస్తున్నాడు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై దృష్టి సారించాడు. మండల పరిధిలోని వెంకట్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రమేష్‌నాయక్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై అధికారులను కలిసి సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. సర్పంచ్ వినతికి అధికారులు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యుత్ అధికారుల సమీక్షలో సైతం గ్రామ సర్పంచ్ రమేష్‌నాయక్ గ్రామ విద్యుత్ సమస్యలను గుర్తు చేయడంతో ఎమ్మెల్యే స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాట గ్రామ ప్రధాన సమస్య తీర్చేందుకు సర్పంచ్ చేస్తున్న కృషిని గ్రాస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నైజంతో ముందుకు సాగుతున్నాడని అభినందిస్తున్నారు.

## వంగవీటి రంగా ఆశయాల సాధనకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలి : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : వంగవీటి రంగా చివరి శ్వాస వరకు పేదలకి అండగా నిలబడ్డారని, ఆయన ఆశయాల సాధనకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. తదనంతరం మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు బోనం నాయుడు, లచ్చిబాబు, రాఘవేంద్ర ప్రసాద్, పవన్, ప్రసాద్,



చిన్న రాంబాబు, వెంకట్రావు, రమణ, సత్యనారాయణ, చంటి, నరేంద్ర, కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్ నగర్ సేవా ఘనత




హైదరాబాద్, మేజర్ న్యూస్:లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్నగర్ నిన్న నిర్వహించబడిన ప్రాంతీయ సమీక్షా సమావేశంలో, 202526 పర్యావరణ పరిరక్షణ కొరకు, క్యాన్సర్ కారణం అయ్యే ప్లాస్టిక్ వాడద్దో అనే అంశం మీద నాకు స్పెషల్ అప్రిసియేషన్ అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు, అవార్డు ప్రధాన చేసిన లైన్ ఎం కె రామశాస్త్రి రిజన్ చేర్మెన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ లయన్ జీవీ రమణ రెడ్డి, లయన్ జి ఆర్ సూరి రాజు, లయన్ పిసి ఓబుల్ లయన్ ఘట్టమనేని బాబూరావు, లయన్ గాందని శ్రీనివాస్, లయన్ వి. సుధాకర్, అమరేందర్ రెడ్డి వి. తిరుపతి రెడ్డి, లయన్ నాగమల్లేశ్వ రావు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు

కొంపల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం మల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, బుర్రి యాదగిరి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నీర్వహించారు. ఈ సందర్బంగా ఓల్డ్ బోయిన్పల్లి సదాశివ హై స్కూల్ మల్లికార్జున్ నగర్ కాలనీలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మహేందర్ యాదవ్ సహకారంతో మెగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 522 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 60 మంది కంటి ఆపరేషన్ కు సెలెక్ట్ అయ్యారు. మిగతా వారిలో 415 మందికి అద్దాలకు ఎంపికయ్యారు. ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు 31 డిసెంబర్ రోజున అద్దాలు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి బృందం డాక్టర్ హిందూ, డాక్టర్ వేణు, డాక్టర్ వరుణ్, వారి టీం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మార్వో రాజేశ్వరరావు, మహేందర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్, లలిత గౌడ్, దుర్గ, సుమలత, మట్టి శ్రీనివాస్, కిరణ్ గౌడ్, మధు గౌడ్, టిప్పు యాదవ్, దేవేందర్, రాజు గౌడ్, పోచయ్య, పిట్ల రాజు, అశోక్, గణేష్, చారి, షర్ఫుసోఫీ, అజిమ్ మాము, మోహన్, శ్యామ్, మహేష్, వీరేష్, కొండమ్మ, మంజుల, దేవి కవిత, అఫీజా, కమల, సునంద, హేమలత, సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ వద్ద హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మూసపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్, పులి మురళి, బొట్టు విష్ణు, పాతూరి గోపి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, మోటేపల్లి భరత్, వలవల నాయుడు, భవాని, తులసి రెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## వేం నరేందర్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) : ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నగరంలోని ఆయన నివాసంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్య సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు హామీ ఇచ్చారు.

## గొర్రెలు, మేకలకు నట్టల మందులు వేయించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) : గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తప్పక వేయించాలని కుమ్మెర సర్పంచ్ అనురాధ, ఉపసర్పంచ్ జూలూరి పాండుగౌడ్ అన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో కుమ్మెర గ్రామంలో శుక్రవారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు పెంపకదారులు నట్టల మందులు వేయించాలని సూచించారు. పశువులకు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని తెలిపారు. పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నట్టల మందులు వేయించకుంటే పశువుల ఆనారోగ్యాలకు గురవుతాయన్నారు. పశువుల పెంపకందారులు ఉచిత నట్టల నివారణకు మందులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సిబ్బంది శిరీష, పెంపకదారులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి నిర్ణయం గ్రామాభివృద్ధికి ముందడుగు...

### పుల్చర్లకుంటతండ గ్రామ సర్పంచ్ రాజునాయక్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 26 ) :ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం గ్రామాల అభివృద్ధికి ముందడుగు అని పుల్చర్లకుంటతండ గ్రామ సర్పంచ్ విస్లావత్ రాజునాయక్ హర్షం వ్యక్తం చేశారు. చిన్న గ్రామ పంచాయతీలకు 5లక్షలు, పెద్ద గ్రామ పంచాయతీలకు 10లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల నూతనంగా ఎన్నికకైన సర్పంచులకు తీపి కబురు అని హర్షం వ్యక్తం చేశారు. వచ్చే నిధులతో తండాల్లో మౌళిక వసతులను కల్పిస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకుసాగుతా అని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని అన్నారు. కొత్త ఏడాదిలో అభివృద్ధి నిధులు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కంటే మెరుగైన సుపరిపాలన గ్రామాల్లో అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో అభివృద్ధి నిధుల కోసం కృషి చేస్తానని అన్నారు. పల్లెల ప్రగతి నిధులను మంజూరు చేయనుండటం పట్ల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### భీమ గోల్డ్ ‘భీమ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ ఫెస్టివల్’ ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రముఖ ఆభరణాల సంస్థ భీమ గోల్డ్, పండుగ, సెలవుల సీజన్‌ను పురస్కరించుకుని ప్రత్యేకంగా భీమ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ ఫెస్టివల్ ని ప్రారంభించింది. ముఖ్యంగా ఈ సమయంలో విదేశాల నుండి భారత్‌కు వచ్చే ప్రవాస భారతీయులను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రత్యేక వజ్రాల ప్రచారాన్ని నిర్వహిస్తోంది. ప్రచార కాలం: ఈ ఫెస్టివల్ 2025 డిసెంబర్ 8 నుండి 2026 జనవరి 11 వరకు అన్ని భీమ షోరూమ్‌లలో అందుబాటులో ఉంటుంది. ప్రత్యేక ఆఫర్లు: ప్రతి క్యారెట్ వజ్రాల కొనుగోలుపై ఉచితంగా 24-క్యారెట్ గోల్డ్ బార్ మరియు 10,000 విలువైన ఆభరణాలు లభిస్తాయి. వజ్రాల ఆభరణాల తయారీ ఛార్జీలపై 100% వరకు తగ్గింపు ఉంటుంది. ఎక్స్ఛేంజ్ బోనస్: పాత భీమ వజ్రాల ఆభరణాలను మార్పిడి చేసుకుంటే ప్రతి క్యారెట్‌కు అదనంగా 5,000 విలువకస్టమర్లకు అందుతుంది. విశ్వసనీయత మరియు నాణ్యత: భీమ వజ్రాలు అంతర్జాతీయ ప్రమాణాలైన మరియు జిఐఏ సర్టిఫికేషన్లను కలిగి ఉంటాయి.